RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 | సంచిక : 01 | గురువారం 07 - 08 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

# రాహుల్ ను ప్రధాని చేసుకుని బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం

- అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి తెచ్చారనేది మా అనుమానం
- తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని విమర్శ
- బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య
- రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు



రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ - మిగతా 2 లో

# కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు,ముస్లింల కోసం

- బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర చేస్తోందని మండిపాటు
- కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్
- మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిల్లుకు తాము మద్దతిస్తామని లేకపోతే బిల్లును అడ్డుకుంటామని చెప్పారు



బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బండి సంజయ్ అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కు బీసీలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా - మిగతా 2 లో

## ఢిల్లీ డ్రామా అట్టర్ ఫ్లాప్




- మీపై రాహుల్, ఖర్గేలకే నమ్మకం లేదు
- హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు
- బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లి చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు
- ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
- మాకు బీసీ కన్న బిహారే ముఖ్యమని ఖర్గే రాలేదని విమర్శించారు
- గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు

# వాట్సాప్ లో 'సేఫ్టీ ఓవర్ వ్యూ'..

- వాట్సప్‌లో యూజర్ల భద్రత కోసం 'సేఫ్టీ ఓవర్‌వ్యూ' ఫీచర్
- తెలియని గ్రూప్‌లో చేర్చితే పూర్తి వివరాలు మీ చేతికి
- గ్రూప్‌ను ఎవరు క్రియేట్ చేశారు, ఎవరు యాడ్ చేశారనే సమాచారం
- స్కామ్‌లు, ఫిషింగ్ మోసాల నుంచి వినియోగదారులకు రక్షణ
- మోసపూరిత కార్యకలాపాలపై ఇప్పటికే 68 లక్షల ఖాతాలపై వేటు
- త్వరలో తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లకు హెచ్చరిక




మీకు సంబంధం లేకుండానే ఎవరో తెలియని వ్యక్తులు మిమ్మల్ని వాట్సప్ గ్రూపుల్లో చేర్చేస్తున్నారా? స్టాక్ మార్కెట్, క్రిప్టో కరెన్సీ అంటూ వచ్చే స్పామ్ మెసేజ్‌లతో విసిగిపోయారా? అయితే వాట్సప్ యూజర్లకు ఇది శుభవార్తే. వినియోగదారుల భద్రత, - మిగతా 2 లో

# ఉత్తరకాశీ వరదల్లో బురద, శిథిలాల కింద 70 మంది!

- రంగంలోకి కేంద్రం
- ఉత్తరకాశీ, ధరాలీలో విరుచుకుపడ్డ ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న పౌరులను కాపాడేందుకు కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాయి
- ధరాలీలో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిన కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వం
- పరిస్థితిపై అధికారులతో సీఎం సమీక్ష
- ఇప్పటివరకు 130మందిని కాపాడినట్లు అధికారులు ప్రకటించారు
- పది మంది జవాన్లు కూడా గల్లంతుకావడం ఆందోళన రేకెత్తిస్తోంది
- సహాయక చర్యల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ప్రధాని నరేంద్ర మోదీ సీఎం ధామికి ఫోన్‌లో సూచించారు



ఉత్తరకాశీ, ధరాలీలో విరుచుకుపడ్డ ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న పౌరులను కాపాడేందుకు కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. సైన్యం, ఐటీబీపీ, బలగాలను కేంద్ర మోహరించగా దెహ్రాదూన్‌లో ఉత్తరాఖండ్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షిస్తోంది. ఇప్పటివరకూ 130మందిని కాపాడినట్లు అధికారులు ప్రకటించారు. నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించగా, మరో 60 నుంచి 70 మంది బురద, శిథిలాల కింద ఇరుక్కుపోయి ఉంటారని భావిస్తున్నారు. పది మంది జవాన్లు కూడా గల్లంతుకావడం ఆందోళన రేకెత్తిస్తోంది. - మిగతా 2 లో

# మోదీ చైనా పర్యటన ఖరారు

- బ్రిక్స్ దేశాలపై ట్రంప్ టార్గెట్
- ఈ నెల 31న చైనా వెళ్లనున్న ప్రధాని మోదీ
- గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి చైనా పర్యటనకు ప్రధాని నరేంద్ర మోదీ
- షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్‌జిన్ నగరానికి చేరుకోనున్నారు
- సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం
- తొలుత ఈ నెల 30న జపాన్ పర్యటనకు ప్రధాని మోదీ



భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తూ లక్ష్యంగా చేసుకున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం. బ్రిక్స్ దేశాల్లో చైనా కూడా ఉంది.షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్‌జిన్ నగరానికి చేరుకోనున్నారు. సెప్టెంబర్ 1న కూడా అక్కడే ఉండనున్నారు. సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. 2019లో చివరిగా ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. గతేడాది రష్యా వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.ప్రధాని మోదీ తొలుత ఈ నెల 30న జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడ జపాన్ ప్రధాన మంత్రి ఫ్యూమియో కిషిదాతో వార్షిక ఇండియా– జపాన్ శిఖరాగ్ర సమావేశంలో - మిగతా 2 లో

## మహిళలకు ఉచిత ప్రయాణం మార్గదర్శకాలు

# కేబినెట్ లో కీలక నిర్ణయాలు

- 'స్త్రీ శక్తి' పథకానికి ఆమోదం.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- బార్ పాలసీ 2025-28కి కేబినెట్ ఆమోదం తెలిపింది
- కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు
- మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు
- రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- కొత్త బార్ పాలసీ 2025-28కి ఆమోదం.. లాటరీ పద్ధతిలో బార్ల కేటాయింపు
- 'స్టేట్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025' ఆమోదం



ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సీఎం స్పష్టం చేశారు. బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన అని కితాబిచ్చిన సీఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాల పేర్లు మార్పు, విలీన ప్రక్రియ: అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి - మిగతా 2 లో

# మరో హామీ నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

- కర్నూలు గూడెంకొట్టాల వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు
- నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 150 నిరుపేద కుటుంబాలు
- యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ
- మాట నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం చర్యలు
- మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ
- ఇచ్చిన మాట ప్రకారం తమకు న్యాయం జరిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం



నాలుగు దశాబ్దాలుగా సొంత గూడు కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. కర్నూలు గూడెంకొట్టాల ప్రాంతంలోని 150 నిరుపేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందడంతో వారి సొంతింటి కల సాకారమైంది. మంత్రి నారా లోకేశ్ తన 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.కర్నూలు నగరంలోని అశోక్‌నగర్ పరిధిలో ఉన్న నగరపాలక సంస్థకు చెందిన పంప్‌హౌస్ ప్రాంతంలో దాదాపు 150 కుటుంబాలు గత 40 ఏళ్లుగా పూరిగుడిసెల్లో నివసిస్తున్నాయి. తమకు శాశ్వత నివాస హక్కు - మిగతా 2 లో

## రూ.900 కోట్లతో రాజధాని గ్రామాల్లో అభివృద్ధి




- అవినీతి అధికారులపై చర్యలు
- రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం
- అమరావతి గ్రామాల్లో అవినీతి అధికారులపై ఫిర్యాదు
- చర్యలకు మంత్రి సిఫార్సు
- అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు
- సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు

# మహనీయునికి ఘన నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,తెలంగాణ సేన :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సహచర మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలోని సీఎం నివాసంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకుని వారి చిత్రపటాలకు పూలమాలతో సత్కరించడం జరిగింది. జై తెలంగాణ జై జై శంకర్ జై గద్దర్ అంటూ... వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క. ఉత్తంకుమార్ రెడ్డి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కడియం కావ్య, కె ఆర్ నాగరాజు పాల్గొన్నారు.

# వేములవాడలో కల్తీ మద్యం గుట్టు రట్టు....

- ఇద్దరు అరెస్ట్,రిమాండ్‌కు తరలింపు....




**వేములవాడ,ఆగష్టు 06 (తెలంగాణ సేన) :** వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో కల్తీ మద్యం తయారీ వ్యవహారాన్ని ఎక్సైజ్ పోలీసులు భగ్నం చేశారు. బ్రాండెడ్ మద్యం సీసాలను సేకరించి వాటిలో నీళ్లు, చీప్ లిక్కర్ నింపి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు నిందితులు గత ఆరు నెలలుగా ఈ కల్తీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. స్థానిక సమాచారం మేరకు నిందితుల ఇంటిపై దాడి నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు పెద్దఎత్తున ఖాళీ మద్యం సీసాలు, కల్తీ లిక్కర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# మట్టిని తొలగించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలి.....


- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు



**వేములవాడ,ఆగష్టు 06 (తెలంగాణ సేన) :** సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గుడికి వెళ్లే ప్రధాన రోడ్డు వెడల్పులో భాగంగా కూలగొట్టడం చేస్తున్నారే తప్ప ప్రభుత్వం కానీ,జిల్లా కలెక్టర్ కానీ కూలగొట్టిన మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఆ మట్టి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఇంటి యజమానులు కూడా ఇంటి ముందు మట్టి ఉండడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని,మట్టిని తొలగించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని,కూలగొట్టిన ఇండ్ల యజమానులకు డబుల్ బెడ్ రూమ్ లు,నష్ట పరిహారం ఇవ్వాలని,కూలగొట్టిన ప్రాంతంలో రాత్రిపూట వీధిలైట్లు లేక ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు,కోరేపు క్రాంతి,మురళి,శ్రీను తదితర సీపీఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్





# జయశంకర్ జయంతి వేడుకలు....

**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 06 (తెలంగాణ సేన) :** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి అధికారులు,పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రమేష్,యాదగిరి,కార్యాలయ సూపరింటెండెంట్ లు,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హలో బీసీ ఛలో డిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్..

- బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్నాం.
- బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్.








**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగష్టు 06 :** కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, దానికి మద్దతుగా అసెంబ్లీ లో,క్యాబినెట్ లో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపామని కేంద్రంలోని బీజేపీ లోకసభలో బీసీ రిజర్వేషన్ చేయించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర టీపీసీసి ఉపాధ్యక్షులతో పాటు పాల్గొన్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి,గవర్నర్ దగ్గరికి పంపామని వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పేరుతో భారీ మోసాలు - సైబర్ నేరగాడి అరెస్ట్...

ఆరోగ్యశ్రీ పేరుతో భారీ మోసాలు - సైబర్ నేరగాడి అరెస్ట్.....
- ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నాం అంటూ బాధితులకు నిందుతుడు ఫోన్ కాల్స్
- హాస్పిటల్ ఖర్చుల రీఫండ్ అంటూ నిందుతుడు మోసాలు
- నిందుతున్ని హైదరాబాద్ లో పట్టుకున్న జిల్లా సైబర్ టీమ్
- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 06 (తెలంగాణ సేన) :** ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నామంటూ బాధితులకు ఫోన్ చేసి, ఆసుపత్రి ఖర్చుల రీఫండ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సిరిసిల్ల జిల్లా సైబర్ టీమ్ హైదరాబాద్‌లో అరెస్ట్ చేసింది.కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన ముల్లుంటి సలీం మాలిక్ (32) అనే వ్యక్తి రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు రూ. 60 లక్షల వరకు మోసాలకు పాల్పడినట్లు డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు.నిందితుడు సలీం మాలిక్ బాధితులకు ఫోన్ చేసి, ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రి ఖర్చులు తిరిగి చెల్లిస్తామని నమ్మబలికే వాడు.ఆ తర్వాత ఒక లింక్‌ను పంపి, ఆ లింక్‌లో యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే డబ్బులు వారి అకౌంట్‌లో జమ అవుతాయని చెప్పేవాడు. బాధితులు ఆ లింక్‌ను ఓపెన్ చేసి పిన్ ఎంటర్ చేయగానే వారి ఖాతా నుండి డబ్బులు కోల్పోవడం జరుగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన రాజిరెడ్డి నిందితుడి మోసానికి గురయ్యారు. రాజిరెడ్డి 46 వేల రూపాయలు,10000 రూపాయలు నష్టపోవడం జరుగగా, రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ కేసు నమోదు చేశారు.ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, జిల్లా సైబర్ టీమ్ ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది కిట్టు, గంగారెడ్డి, కానిస్టేబుల్ కాసీం బృందంగా ఏర్పడి సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని హైదరాబాద్‌లో పట్టుకున్నారు.సలీం మాలిక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎన్సీఆర్పీ పోర్టల్‌లో నమోదైన 79 పిటిషన్లలో సుమారు రూ. 60 లక్షల వరకు మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు అందజేస్తాం....

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ - కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి







**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 06 (తెలంగాణ సేన) :** అర్హులైన పేదలందరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా కలెక్టర్, కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తంగళ్లపల్లి మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1397 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2224 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి అందిస్తున్నామని వెల్లడించారు.ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు,ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటి అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణ మాఫీ, 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి కింద క్యాంటీన్లు, మిల్క్ పార్లర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఫెర్టిలైజర్ దుకాణాలు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూపారెడ్డి, నేరళ్ళ నరసింగం గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.డబ్ల్యు.ఓ. లక్ష్మీరాజ్యం, తహసిల్దార్ జయంత్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ముధోల్: ఆగస్టు 06 (తెలంగాణ సేన న్యూస్): కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి బిజెపి ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమంలో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ భవిష్య పెడుతున్న పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. దేశ అభివృద్ధి మోది తోనే సాధ్యమవుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేసిందన్నారు. అనంతరం గ్రామంలోని 215,216,218 బూత్ లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, ముధోల్ మండల బిజెపి అధ్యక్షులు కోరిపోతన్న, మాజీ సర్పంచ్ దత్తు, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, నాయకులు నర్సా గౌడ్ , ధర్మపురి సుదర్శన్, తాటి వార్ రమేష్ ,పట్టే పురం సతీష్ రెడ్డి, మోహన్ యాదవ్, బత్తినోళ్ల సాయి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెూటల్ యజమానులు నాణ్యత పరిమాణాలు పాటించాలి

గజ్వేల్ సిఐ రవి కుమార్



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ హెూటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన గజ్వేల్ సిఐ రవి కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్ నిర్వాహకులు నాణ్యమైన వస్తువులు వాడాలని,పరిశుభ్రత పాటించాలని ప్రజల ఆరోగ్యం ముఖ్యం అని, నాణ్యత పరిమాణాలు పాటించని హెూటల్స్ పై తగు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

# ఘనంగా కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఆర్ సి రెడీమిక్స్ యజమాని కృష్ణ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా ఎస్ ఆర్ సి రెడీమిక్స్ సూపర్ వైజర్ కొత్తపల్లి వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణ గౌడ్ వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కృష్ణ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు జర్నలిస్టులు బాల్ రాజ్ గౌడ్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి..

ముధోల్ ఎస్ఐ పెర్సిస్.



**ముధోల్:, ఆగస్టు 06 (తెలంగాణ సేన న్యూస్) :** ద్విచక్ర వాహనదారులు హెల్మె ట్ ను తప్పనిసరిగా ధరించాల ని నారీశక్తి మహిళ పోలీసు లు అన్నారు. బుధవారం తానూర్ బైపాస్ రహదారి వద్ద వాహనాలను తనిఖీ లు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ.. ద్విచక్రవాహనదారులు హెల్మె ట్ ను ధరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను, ఇన్సూరెన్స్ లను కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వ కూడదని సూచించారు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి పోలీసులకు సహక రించాలన్నారు. ఈ వానాల తనిఖీల్లో ఏఎస్సై యశ్వంత్, నారి శక్తి మహిళ పోలీసులు రాజమణి, విజేత తదితరులున్నారు

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బుదవారం నవ వధువు సుష్మ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించిన మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ఈ సందర్భంగా నవ వధువు బంధువులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెంబర్తి లక్ష్మీ భాష,దంపతులు, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, వెంకటేశం, రాకం బాబు, కృష్ణ, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు

# 13వ మహిళా కమిటీ ఎన్నిక




**నర్సంపేట తెలంగాణ సేన :** మన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులైనా దొంతి మాధవ రెడ్డి గారి ఆదేశానుసారం మరియు జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ గారి సలహా మేరకు మన నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వివిధ వార్డులలో రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ పథకాల గూర్చి ప్రజల మధ్యకు చేరాలనే ఆశయంతో అన్ని వార్డుల మహిళా కమిటీలను ఏర్పాటు చేసి వార్డు ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని ఉద్దేశ్యంతో మహిళా కమిటీలను నియమించడానికి ఈరోజు 13వ వార్డులో మహిళా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి




**ముధోల్:ఆగస్టు06(తెలంగాణసేన న్యూస్) :** తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరా ష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీ వితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత.. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని మండలం కేంద్రమైన ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం లో బుధవారం ఘనంగా నిర్వ హించారు.ముందుగా జయ శంకర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించా రు. అనంతరం పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కొరకు జయశంకర్ చేసిన కృషిని మరవలేనిన్నారు అన్నారు. తెలంగాణ ఉద్యమా నికి తన జీవితాన్ని అంకితం చేసి తెలంగాణ స్వరాష్ట్రం సాధన కొరకు కృషి చేశారని గుర్తుకు చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**ముధోల్:ఆగస్టు06(తెలంగాణసేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని కోట్ల భోజవ్వకు సీఎం స హాయనిధి కింద మంజూరైన రూ.45వేల చెక్కును బుధవా రం బిజెపి నాయకులు అందజే శారు.ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి ఎమ్మెల్యే రామా రావు పటేల్ శ్రద్ధ తీసుకొని చెక్కులను మంజూరు చేస్తు న్నారన్నారు. సీఎం సాయి నిధి చెక్కులను పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డై రెక్టర్ ధర్మపురి సుదర్శన్, మా జీ ఎంపీటీసీ దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, బత్తినోళ్ళ సాయి, సాయినాథ్ తోపాటు తదితరులున్నారు

# తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో డిసిపి యూఎస్ అధికారులతో రివ్యూ సమావేశం

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ల అధికారులతో రివ్యూ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో, డీసీపీఓలు తమ తమ జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు.




**సమీక్షలో కీలకాంశాలు:**

ఏప్రిల్ 2025 – జూలై 2025 మధ్యకాలంలో చేపట్టిన చర్యల సమీక్ష బాల్య వివాహాల నివారణకు జిల్లాల వారీగా తీసుకున్న చట్టపరమైన, ముందస్తు చర్యలు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం నిర్వహించిన కార్యక్రమాలు. ఆపరేషన్ ముస్కాన్ & ఆపరేషన్ స్మైల్ ద్వారా రిస్క్యూ అయిన బాల కార్మికుల వివరాలు. పునరావాసం పొందిన పిల్లల సంఖ్య, తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పిల్లల వివరాలు

లైంగిక వేధింపుల నివారణకు చర్యలు, కౌన్సిలింగ్ సేవలు, యస్‌జెపియు మరియు సిడబ్ల్యుసి సమన్వయంతో ఐఈసి కార్యక్రమాల నిర్వహణ

**సిసియల్ కేసులపై సమీక్ష:**

ఏప్రిల్ – జూలై మధ్య నమోదైన సిసిఎల్ (Child in Conflict with Law) కేసులు, వాటి ప్రధాన కారణాలు,,అబ్జర్వేషన్ హోంలు, జువెనైల్ జస్టిస్ బోర్డుల పనితీరుపై చర్చ,,పునరావాస చర్యలు ప్రగతిపై సమీక్ష

**ఇతర ముఖ్యాంశాలు:**

గ్రామీణ/పట్టణ ప్రాంతాల్లో ఎదురవుతున్న ప్రత్యేక సమస్యలు (అక్రమ రవాణా, వీధి బాలలు, కుటుంబ వదిలేసిన పిల్లలు)

పోలీస్, విద్య, కార్మిక, ఆరోగ్య విభాగాలతో డీసీపీవోల సమన్వయ అంశాలు..జిల్లాల స్థాయిలో అభివృద్ధి చేసిన యస్ఓపియస్ సాంకేతిక ప్రామాణిక ప్రక్రియలు).స్వయం సహకార సంఘాలు, యువజన సంఘాల భాగస్వామ్యం డిసిపిఓలతో సమన్వయము .

ఈ సమావేశంలో డీసీపీవోలు సిబ్బంది కొరత, బడ్జెట్ మరియు మౌలిక సదుపాయాల వంటి సవాళ్లను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కమిషన్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించనుంది. కమిషన్, రానున్న కాలంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ సమీక్షను ప్రాముఖ్యతగా పరిగణిస్తోంది. సమావేశంలో సీతా దయాకర్ రెడ్డి , చైర్‌పర్సన్, తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ కమిషన్ సభ్యులు అపర్ణ, చందన,వందన గౌడ్ సరిత, ప్రేమలత అగర్వాల్, వచన్ కుమార్ అడిషనల్ సిడిపిఓలు: రమణ చారి, చందనేశ్వరి, షబానా 33 జిల్లాల డీసీపీవోలు పాల్గొన్నారు .

# కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి రామన్నపేటలో ధర్నా

**పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ తెలంగాణసేన :** రామన్నపేట: విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిల మీద రాజ్యసభ %ఫ్రీ% ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం రామన్నపేటలో విద్యార్థులతో కలిసి మహాధర్న నిర్వహించారు విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని.. అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని.. అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని రామన్నపేటలో కాలేజీ బాయ్స్ గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి ఫీజ్ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ఆయన స్పష్టం చేశారు. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ప్రభుత్వ నాయకుల జీతాలకు పెట్టుకోండి ట్రస్ట్ బ్యాంక్ ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని.. ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాం డ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి సంక్షేమస్టులకు సొంత భవనాలు నిర్మించాలి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి విద్యార్థుల అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించలి లేని ఎడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేసి రాష్ట్ర ప్రభుత్వంని అట్టుడికి ఇస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం,మోటే నవీన్, మాదం లింగస్వామి,, మైపాల్ రెడ్డి, రజాక్, ఉపేందర్,దీపక్, ప్రవీణ్, వైష్ణవి, రమాదేవి, విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# మృతదేహానికి నివాళులర్పించిన -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట తెలంగాణ సేన :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు కీ!!శే!! బూర ఆగయ్య గౌడ్ గారి పెద్ద కుమారుడు నేడు ఉదయం భూపతిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బూర అశోక్ గారి మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు..

# రాంపూర్ లో ఇందిరమ్మ ముగ్గులు పోసిన లబ్ధిదారులు



**కొత్తగూడ తెలంగాణ సేన. :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం జంగవానిగూడెం ( రాంపూర్ ) గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారు ఇటీవల అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేసిన సంగతి విజేతమే .. నేడు లబ్ధిదారులు రాంపురం లో ఇందిరమ్మ ఇల్లు ముగ్గులు పోసి తెలంగాణ రాష్ట్ర రేవంత్ సర్కార్ కు నియోజకవర్గం ఎమ్మెల్యే %డ% రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు సీతక్క కు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..

# సేవాదళ్ అధ్యక్షునికి ఘన సన్మానం



**ముధోల్:ఆగస్టు06(తెలంగాణ సేన న్యూస్)** : మండలంలోని అష్ట గ్రామానికి చెందిన సేవాదళ్ ముధోల్ మండల అధ్యక్షులు కనకా పురం అనిల్ కు బుధవా రం మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భోస్లే నారాయణరావు పటేల్, పార్టీ పెద్దలు తనపై నమ్మకంతో మండల సేవాదళ్ అధ్యక్షుని గా ఎన్నుకోవడం జరిగింద న్నారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకా ల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తానని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ యువ నా యకులు రావుల శ్రీనివాస్,స త్యభాస్కర్, మినాజ్ తో పాటు తదితరులు ఉన్నారు

# మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ముధోల్:ఆగస్టు06(తెలంగాణ సేన న్యూస్)** : మండల కేంద్రమైన ముధోల్ లోని మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి 71వ జన్మదిన వే డుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జ రుపుకున్నారు. మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ ఇంటి వద్ద కార్యక ర్తలు కేక్ కట్ చేసి మిఠాయిల ను పంచుకొని జన్మదిన వేడు కలను నిర్వహించా రు.ఈ సం దర్భంగా కార్యకర్తలు.. మాట్లా డుతూ ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు నియోజకవర్గ అ భివృద్ధికి ఎనాలేని కృషి చేశార న్నారు. దీంతో ఆయన నిండు నూరేళ్లు ఆ యురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరా రు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీ సీలు శ్రీనివాస్ గౌడ్,పో తన్న యాదవ్,ఎజాజోద్దీన్,మా జీ సర్పంచ్ లు రాంరెడ్డి, మైసా జీ, కిష్టయ్య, సాయినాథ్,రా జేందర్ రెడ్డి,గౌతమ్, పిఎసిఎ స్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, నా యకులు దాస సుధాకర్,స య్యద్ ఖలీద్,అబిద్,సం జు, ఇమ్రాన్ ఖాన్, అనీస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకి బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అక్క



**తెలంగాణ సేన న్యూస్ /దుబ్బాక నియోజకవర్గం** మున్సిపాలిటీ పరిధిలో.శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆనవైతిగా వస్తున్న కళ్యాణ మహోత్సవ సమయానికి పద్మశాలి ఆడ బిడ్డయినటువంటి పద్మావతి అమ్మవారి కి శ్రీనివాసుడికి జరిగే కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు,పుస్తే మెట్టలు,పూలు,పండ్లు ఓడి బియ్యం మొదలైనవి సాంప్రదాయ బద్ధంగా పద్మశాలి సమాజం తరపున భక్తుల భజనలు,సన్నాయి వాయిద్యాలు మరియు కోలాటములతో చిన్నపిల్లల నిత్యాలతో దేవాలయానికి తీసుకువెళ్లే కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క అలాగే ఇటువంటి సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న చిన్నారులందరికి వారి ప్రదర్శనకు మెచ్చి బహుమతులు అందజేయడం జరిగింది.

# దుబ్బాక ప్రజాహితయోధుడికి గౌరవనివాళి

## - కత్తి కార్తిక గౌడ్



**తెలంగాణ సేన న్యూస్** దుబ్బాక నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన, మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ స్వర్గీయ సోలిపేట రామలింగా రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి గౌరవనివాళులు అర్పించారు.చిట్టాపూర్ గ్రామంలో అలాగే దుబ్బాక డబుల్ బెడ్ రూమ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , రామలింగన్న సతీమణి సోలిపేట సుజాత వారి కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క అయనకి నివాళులు అర్పించడం జరిగింది.తెలంగాణ ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగాలు,ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, అపారమైన సేవా దృక్పథం తరతరాలకూ ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్. నాయకులు,కార్యకర్తలు, రామలింగన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కోసం కాదు, రాజకీయ హంగామా కోసం ఢిల్లీ ధర్నాలో రేవంత్ రెడ్డి...



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ సోమాజిగూడ /ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకంగా ఒక సుప్రీంకోర్టు ద్వారా బిల్లులపై త్వరిత నిర్ణయం తీసుకునే మార్గం ఉంది. లీగల్ గానే వెళ్లి సమస్య పరిష్కరించుకునే మార్గం ఉన్నప్పటికీ ఎందుకు ఈ రాజకీయ డ్రామాలు? ఎందుకు ఈ హంగామా? ఇది బీసీల హక్కుల కోసం పోరాటం కాదు, పార్టీ అగ్రనాయకత్వం దృష్టిలో పడే పబ్లిసిటీ స్టంట్ మాత్రమే" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రశ్నించారు. "సుప్రీంకోర్టు తమిళనాడు తీర్పు నేపథ్యంలో, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టుకు పంపి 14 కీలక ప్రశ్నలకు సమాధానం కోరారు. అయినప్పటికీ, సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం పొందడానికి వీలుంది. కాగా, ఇందుకు భిన్నంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకం తప్ప వేరే ఏమీకాదు. అని వకుళాభరణం విమర్శించారు.

# నూతన ఎస్ఐ. ఎంపిడిఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ ఐజేయూ మండల కార్యవర్గం..




**కొత్తగూడ తెలంగాణ సేన :** ప్రజల సమస్యలను వెలికితీసి., వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే మేము కలిసి పనిచేద్దాం అని.. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అని కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్,ఎంపిడిఓ రోజా రాణి అన్నారు. నూతనంగా కొత్తగూడ ఎస్ .ఐ గా, ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాజు కుమార్,రోజా రాణి ను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు షైక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో ఆ..సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈ అధికారులనును శాలువతో మరియు పూల మొక్క బహుకరించి సత్కరించారు.. ఈ..సందర్భంగా నూతన ఎస్ .ఐ ,ఎంపిడిఓ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మండల అద్యక్షులు షైక్ సల్మాన్ పాషా తో పాటు , జిల్లా నాయకులు శెట్టి పరుశురాం,ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ఉబ్బని శ్రీహరి దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్,చాపల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు కుమార్,భిక్షపతి, తదితరులు పాల్గోన్నారు....

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్



**మహబూబాబాద్, టౌన్ తెలంగాణ సేన ఆగస్ట్.06** :బుధవారం రోజున జిల్లాలో మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ తో కలిసి సీజనల్ వ్యాధుల నివారణపై జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు మరియు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పై ప్రిపేర్డ్నెస్ సమావేశం,

నిర్వహించారు. జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని, టి హబ్ డయాగ్నస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంక్,ఆకస్మికంగా పర్యటించి, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ ఎం ఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుని, మలేరియా ల్యాబ్‌లు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ ని, సిబ్బంది పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా య్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ( ఫైలేరియా) ప్రోగ్రాం పై ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, బయ్యారం, గంధంపల్లి, కొత్తగూడ, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఫైలేరియా వ్యాధుల ప్రబలితాన్ని అరికట్టేందుకు చేపట్టిన ముందస్తు చర్యలపై సమీక్షించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు సేవలు అందిస్తున్న తీరును, రోగ నిర్ధారణకు ఉపయోగిస్తున్న టెస్టింగ్ కిట్లు, ఔషధాల లభ్యతను, రిజిస్టర్ల నిర్వహణను, పోర్టల్ ఎంట్రీ చేసే విధానాన్ని తాను స్వయంగా, పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, అదేవిధంగా మాస్ అడ్మినిస్ట్రేషన్ ( ఫైలేరియా)జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (బయ్యారం, గంధంపల్లి, ముల్కనూరు, కొత్తగూడ,కోమట్ల గూడెం, గంగారం 25 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది ) తేది 10-08-2025 నుండి 25-08-2025 ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్, డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డబ్లుహెచ్ ఓ కన్సల్టెంట్ సైదులు, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్,రామకృష్ణ, ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# :ఉద్యమ నాయకుడు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ పార్టీ శ్రేణులు...



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి లెక్కల విద్యాసాగర్ రెడ్డి మరియు నామాల సత్యనారాయణ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు జయశంకర్ సార్ పుట్టినరోజు వేడుకలను మరియు గ్రీన్ స్టార్ హాస్పిటల్ నందు రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ..14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఉమ్మడి జిల్లా ఉద్యమ నాయకునిగా కార్యకర్తగా వరంగల్ జిల్లా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని సుదీర్ఘకాలం నడిపించారు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలిచిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం ప్రజలు ఒక్కసారి అవకాశాలు ఇచ్చి శాసనసభ్యులుగా గెలిపిస్తే నర్సంపేట చరిత్రలో నిలిచిపోయే విధంగా భవిష్యత్ తరాల ప్రజలు మాట్లాడుకునే విధంగా నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధిని చేసి చూపించిన నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. నర్సంపేట నియోజకవర్గానికి మైలురాయిగా నిలిచే మెడికల్ కళాశాల అపర భగీరథ ప్రయత్నంతో చేసిన పాకాల కు గోదావరి జలాలు, రామప్ప రంగయ్య చెరువు మాదన్నపేటకు సాగునీటిని అందించిన మహానేత వందల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించిన మాన్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విద్య, వైద్యం, సాగు ,తాగు నీటి రంగాలతో పాటు, రోడ్లతో రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు నర్సంపేట పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిని చేసి చూపించారు.. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రీన్ స్టార్ హాస్పిటల్ నందు యువకులు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు, పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యదర్శి, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి పట్టణ పార్టీ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, అన్ని వార్డుల అధ్యక్షులు కార్యదర్శిలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాల్స్ సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో




**మహబూబాబాద్ టౌన్ తెలంగాణ సేన,ఆగస్ట్.06** : బుధవారం రోజున జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా కేంద్రంలోని తొర్రూరు బస్టాండ్నందు,ఏర్పాటుచేసిన ఆకాంక్ష హాట్ స్టాల్స్,సందర్శించారు.ఆకాంక్షిత గంగారం మండలం లో భాగంగా ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు తొర్రూర్ బస్టాండ్ నందు వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్ష హాట్ లో 20కి పైగా ప్రామాణిక సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం 12 స్టాల్స్ ద్వారా ప్రదర్శించారు.ఇట్టి ప్రదర్శనలో మహబూబాబాద్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాలు, ఆదివాసి కళాకారులు, గ్రామీణ పారిశ్రామికులు,తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొని, మహిళా సంఘాల కృషిని ప్రశంసించి వారి ఉత్పత్తులను రుచి చూశారు.ఇందులో ప్రధానంగా అడవిలో లభ్యమయ్యే ఇప్పపువ్వు ద్వారా లడ్డు తయారీ, మిల్లెట్ బిస్కెట్లు గిరిజన తేనె, చేతితో తయారయ్యే జ్యూట్ బ్యాగులు గిరిజన ఉత్పత్తులు మరియు మరెన్నో ప్రత్యేక ఉత్పత్తులు ఇట్టి ప్రదర్శనలో ప్రదర్శించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మీర్జా మునవర్ బేగ్, మహబూబాబాద్ తాసిల్దార్ రాజేశ్వర్, అస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హల్కే, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, %వీజూహీూ% పిడి విజయ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## శ్రీశైలం ప్రాజెక్టు స్వల్పంగా పెరిగిన వరద



శ్రీశైలం ప్రాజెక్టు వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలానికి 32,059 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. శ్రీశైలం ప్రాజెక్టు స్వల్పంగా పెరిగిన వరద శ్రీశైలం ప్రాజెక్టు వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలానికి 32,059 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. శ్రీశైలంనుంచి నాగార్జునసాగర్‌కు 66,131 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం881 అడుగులుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 215 టీఎంసీలలకు గాను ప్రస్తుత నీటి నిల్వ 193.40 టీఎంసీలుగా ఉంది.

## బీజేపీలో అసంతృప్తి కుంపటి.. అంటీముట్టనట్టుగా ముఖ్య నేతలు..!



తెలంగాణ బీజేపీలో ముఖ్య నేతలు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీపైనే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఏకంగా రాజీనామా చేయడం కలకలం రేపింది. హైడ్రా అంశంపై పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడేందుకు రాష్ట్ర నాయకత్వం తనకు అవకాశం ఇవ్వలేదని బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే ఆ పార్టీపై గుర్రుగా ఉన్నారు. తెలంగాణ బీజేపీలో ముఖ్య నేతలు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీపైనే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఏకంగా రాజీనామా చేయడం కలకలం రేపింది. హైడ్రా అంశంపై పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడేందుకు రాష్ట్ర నాయకత్వం తనకు అవకాశం ఇవ్వలేదని బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే ఆ పార్టీపై గుర్రుగా ఉన్నారు.దీంతో కొన్ని నెలలుగా బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కలేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సొంత ఎజెండాతో ముందుకు వెళ్తున్నారనే చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఎంపీలు ఈటల రాజేందర్, అర్వింద్, రఘునందన్‌రావుతో పొసగకపోవడం కూడా పార్టీలో రచ్చకు దారితీసింది. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో పార్టీకి డ్యామేజీని తెచ్చిపెడతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



తిరుమలలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాల తొలిరోజు పవిత్రాల ప్రతిష్టను నిర్వహించారు. ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి ఉంటుందన్నారు. 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవతో పాటు ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

**20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 20 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,928 మంది భక్తులు దర్శించుకోగా 29,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.21 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు

## భర్తలు విసుక్కుంటే పడకండి.. ఫ్రీ బస్ ఎక్కి పుట్టింటికి వెళ్లిపోండి..

### టీడీపీ ఎమ్మెల్యే కామెంట్స్ వైరల్



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదివరకటిలా ఇంట్లో భర్త విసుక్కున్నా, కసురుకున్నా పడాల్సిన అవసరం లేదని.. ఫ్రీ బస్సు ఎక్కేసి ఇంటికి వెళ్లిపోవాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదివరకటిలా ఇంట్లో భర్త విసుక్కున్నా, కసురుకున్నా పడాల్సిన అవసరం లేదని.. ఫ్రీ బస్సు ఎక్కేసి ఇంటికి వెళ్లిపోవాలని సూచించారు.ఏలూరు జిల్లా తిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్పౌస్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చంద్రబాబు ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుందని తెలిపారు. 15వ తేదీ నుంచి ఆడపిల్లలు ఇంట్లో భర్త విసుక్కున్నా.. కసురుకున్నా .. పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఎంచక్కా ఫ్రీ బస్సు ఎక్కి పుట్టింటికి వెళ్లిపోండి అని సూచించారు. అప్పుడు భర్తలే డబ్బులు ఛార్జీలు పెట్టుకుని పరిగెత్తుకుంటూ వచ్చి మరీ ఇంటికి తీసుకెళ్తారని వ్యాఖ్యానించారు. రెండు రోజుల క్రితం మద్దిపాటి వెంకటరాజు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో తాజాగా వైరల్‌గా మారింది

# రాజానగరం ఎమ్మెల్యే అనుచరుల అరాచకం.. చోద్యం చూస్తున్న అధికారులు

**కల్వచర్లలో మట్టి మాఫియా విధ్వంసం**

**అర్ధరాత్రి అడ్డుకున్న స్థానికులు**

**పుష్కరకాల్వ పునాదులనే తవ్వేస్తున్న ఘనులు**




రాజానగరం నియోజకవర్గంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అక్కడికి దగ్గరలో ఉన్న కలవచర్ల గ్రామంలో పోలవరం ఎడమ కాల్వ పనులు, పుష్కర కాల్వ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజు వందల లారీలతో అక్కడ మట్టిని స్థానిక జనసేన ఎమ్మెల్యే బత్తుల బల రామక్రిష్ణ అనుచరులు తరలించుకుపోతున్నారు. వీరి ఆగడాలు భరించలేని స్థానిక ప్రజలు అర్థరాత్రి...లారీలను అడ్డుకుని, మట్టి మాఫియాపై తిరుగుబాటు చేశారు. రాజానగరం నియోజకవర్గంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అక్కడికి దగ్గరలో ఉన్న కలవచర్ల గ్రామంలో పోలవరం ఎడమ కాల్వ పనులు, పుష్కర కాల్వ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజు వందల లారీలతో అక్కడ మట్టిని స్థానిక జనసేన ఎమ్మెల్యే బత్తుల బల రామక్రిష్ణ అనుచరులు తరలించుకుపోతున్నారు. వీరి ఆగడాలు భరించలేని స్థానిక ప్రజలు అర్థరాత్రి%ా%లారీలను అడ్డుకుని, మట్టి మాఫియాపై తిరుగుబాటు చేశారు. ప్రజల్లో చైతన్యం రావడంతో రాత్రికి రాత్రి వార్త వైరల్ అయిపోయింది.ఎంతో ఘనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తున్న దందాలు రోజురోజుకి శృతిమించుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక సందర్భంలో మాట్లాడుతూ కాల్వలు ఆక్రమించినా, నీళు వెళ్లే మార్గాన్ని ఆపినా సహించేది లేదని వార్నింగులు ఇచ్చారు. కానీ సాక్షాత్తూ ఆ పార్టీకి చెందిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ క్రిష్ణ సారథ్యంలో ప్రతిష్టాత్మకమైన పోలవరం కాల్వ, పుష్కర కాల్వల మట్టిని అడ్డగోలుగా తరలిస్తుంటే.. ఆయన చేష్టలుడిగి చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.రోజుకి 100 లారీలకు పైనే నాన్ స్టాప్ గా తిరుగుతున్నాయని, అడిగేవాడు, ఆపేవాడే లేడని కలవచర్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతమంది సంబంధిత అధికారులకు విన్నవించినా తేలు కుట్టిన దొంగల్లా అందరూ గమ్మున ఉంటున్నారు కానీ, ఎవరూ పట్టించున్న పాపాన పోలేదని సీరియస్ అవుతున్నారు. రోజూ అధికారుల చుట్టూ తిరగడమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒకరిని అత్యవసరంగా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుంటే, ఈ మట్టి లారీల వలండు గంటలు ఆలస్యంగా వెళ్లామని, దీంతో ఒక నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పుష్కర కాల్వ కోసం తవ్విన మట్టిని తీస్తే పర్వాలేదు, మొత్తం కాల్వ పునాదులనే తవ్వి తవ్వి లాగేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇలా జరిగితే, గట్లు బలహీనంగా మారతాయని, రేపు కాల్వలకు నీళ్లు వదిలినప్పుడు గండ్లు పడి%ా% ఊళ్లకు ఊళ్లే మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలందరూ ఏకమై తిరుగుబాటు చేశామని అన్నారు. మొత్తానికి మట్టి మాఫియా చేస్తున్న ఆగడాలపై వార్తలు రావడంతో ఎక్కడి దొంగలక్కడే గప్ చుప్ అన్నట్టు అయిపోయారు.మరి ఈ ఘటన నేపథ్యంలో రేపు కూటమి నేతలు ఎలా బదులిస్తారో చూస్తామని ప్రజలు అంటున్నారు. అయినా ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంచి ప్రభుత్వమని ఓట్లే సి గెలిపిస్తే, మా మంచిగా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. నెట్టింట్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి

# కలియుగం ఎలా ఉంటుందో కనిపిస్తోంది.. చంద్రబాబు పాలనపై వైఎస్ జగన్ సెటైర్లు




ఏపీలో చంద్రబాబు పాలన చూస్తుంటే కలియుగం అంటే ఎలా ఉంటుందో కనిపిస్తుందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులు నడిపిస్తున్నారని ఆరోపించారు. ఏ తప్పు చేయకపోయినా బురదవేసి కడుక్కోమంటున్నారని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు పాలన చూస్తుంటే కలియుగం అంటే ఎలా ఉంటుందో కనిపిస్తుందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులు నడిపిస్తున్నారని ఆరోపించారు.ఏతప్పు చేయ కపోయినాబురదవేసికడు క్కోమ ంటున్నారని విమ ర్శించారు. వైసీపీ లీగల్ సెల్ ప్రతినిధులతో మంగళవారం నాడు వైఎస్‌జగన్‌ను సమావేశమయ్యారు.ఈసం దర్భ ంగాఅక్రమ కేసులు ఎదుర్కొంటున్న నాయకులు, కార్యకర్తలకు న్యాయ సహాయం అందించాలని సూచించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లాయర్లు అందించిన సేవను ఎప్పటికీ మరిచిపోమని స్పష్టం చేశారు.మూడేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది వైసీపీనే అని వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని జగన్ 2.0లో ప్రత్యేకంగా గుర్తిస్తామని తెలిపారు. పార్టీకి పనిచేసే వారికోసం డేటాబేస్ పెడుతున్నామని చెప్పారు. దీని ఆధారంగానే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం ఎవరు కష్టపడతారో.. వారికే వచ్చే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా ఈ యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. తప్పుచేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టిన వ్యక్తికి కూడా అర్థం కావాలని అన్నారు. ఇప్పుడు ఇబ్బంది పెట్టిన అధికారులపై కచ్చితంగా యాక్షన్ ఉంటుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం మరిచిపోయిందని వైఎస్ జగన్ అన్నారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని విమర్శించారు. లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉందని.. ఎమ్మార్పీకి మించి మద్యం అమ్ముతున్నారని, ప్రతి గ్రామంలోనూ వీధికో బెల్టు షాపు ఉందని అన్నారు. ఉచిక ఇసుక పేరుతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఉచిత ఇసుక ఎవరికి ఇస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారని అన్నారు.అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతుందని వైఎస్ జగన్ అన్నారు. చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారని.. చదరపు అడుగుకు రూ.4 వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయని తెలిపారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు

# అరేయ్ తమ్ముడు జాగ్రత్త.. ఈ సారి నీకు రాఖీ కట్టలేనేమో.. కంటతడి పెట్టిస్తున్న నవ వధువు ఆత్మహత్య



అత్తారింటి వేధింపులకు పెళ్లయిన ఐదు నెలలకే నవ వధువు బలైంది. అందంగా లేవని భర్త తిడుతూ కొడుతూ ఉంటే.. అడ్డుచెప్పాల్సిన అత్తామామలు కూడా వేధించడంతో తీవ్ర మనోవేదనకు గురై ఉరివేసుకుంది. ఈ క్రమంలో తన భర్త చేసే అరాచకాలను చెబుతూ ఆమె రాసిన లేఖ ఇప్పుడు అందర్నీ కంటతడిపెట్టిస్తోంది. అత్తారింటి వేధింపులకు పెళ్లయిన ఐదు నెలలకే నవ వధువు బలైంది. అందంగా లేవని భర్త తిడుతూ కొడుతూ ఉంటే.. అడ్డుచెప్పాల్సిన అత్తామామలు కూడా వేధించడంతో తీవ్ర మనోవేదనకు గురై ఉరివేసుకుంది. ఈ క్రమంలో తన భర్త చేసే అరాచకాలను చెబుతూ ఆమె రాసిన లేఖ ఇప్పుడు అందర్నీ కంటతడిపెట్టిస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కొండవరం గ్రామానికి చెందిన నాగరాజు, శివనందేశ్వరమ్మల కుమార్తె శ్రీవిద్య ఎమ్మెస్సీ పూర్తి చేసింది. ఓ ప్రైవేటు కాలేజీలోని లెక్చరర్‌గా పనిచేస్తోంది. ఆమెకు ఈ ఏడాది ఏప్రిల్ 23న కంకిపాడు మండలం కుందేరుకు చెందిన అరుణ్‌కుమార్‌తో వివాహమైంది. అరుణ్‌కుమార్ కలవపాములలో సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. అయితే వీరికి పెళ్లయినప్పటి నుంచి అత్తారింట్లో శ్రీవిద్యకు వేధింపులకు గురవుతున్నది. ఈ క్రమంలో ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. తన భర్త తరచూ దాడి చేసివేధిస్తున్నాడని..భరించ లేక పోతున్నానని శ్రీవిద్య సూసైడ్ నోట్ రాసింది.' అమ్మా నాకు ఇంకా బతకాలని లేదు. వీడు తాగొచ్చి ప్రతిసారి కొడుతున్నాడు. ఆ సాయి అనే అమ్మాయి గురించి మాట్లాడుతున్నాడు. ఆ అమ్మాయి అందం ముందు నేను పనికిరాను అంటూ, ఆ అమ్మాయి గుర్తొస్తుంది అంటున్నాడు. తాగొచ్చి మంచం కేసి తంతూ కొట్టాడు. జుట్టు పట్టుకుని గట్టిగట్టిగా కొడుతున్నాడు. అమ్మా తలంతా నొప్పిగా ఉంది. వీపు మీద గట్టిగట్టిగా గుద్దుతున్నాడు. నా డ్రెస్ కూడా చింపేశాడు. అసలు నేను ఏం చేశాను అమ్మా. మంచిగా ఉండటం కూడా నా తప్పు అయిపోయింది. కానీ ఇలాంటి వాడి దగ్గర ఉండలేకపోతున్నాను. మన ఇంటికొచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేను. వీడిని మాత్రం వదలద్దు. వీడి అమ్మానాన్నని మాత్రం వదలద్దు. ' అని శ్రీవిద్య తన సూసైడ్ నోట్‌లో రాసింది.నాన్న జాగ్రత్త.. నువ్వంటే నాకు చాలా ఇష్టం. నువ్వు ఉన్నావన్న ధైర్యంతోనే చదువుకునే టైమ్‌లో పొగరుగా ఉండేదాన్ని. అరే తమ్ముడు జాగ్రత్తరా.. నేను రాఖీ కట్టకపోవచ్చేమో.. అమ్మానాన్నని జాగ్రత్తగా చూసుకో' అని ఆ లేఖలో రాసింది. ఆ సూసైడ్ నోట్ ఇప్పుడు అందర్నీ కంటతడిపెట్టిస్తోంది. కాగా, ఆదివారం రాత్రి 12.30 గంటల సమయంలో తమను వెంటనే రమ్మని ఫోన్ వచ్చింది.. ఇంటికి వెళ్లేసరికి తన కుమార్తె శవమై కనిపించిందని మృతురాలి తల్లిదండ్రులు బోరున విలపించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.





# బెస్ట్ టీచర్ అవార్డుల ప్రతిపాదనలు రిజెక్ట్




జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు రాష్ట్రం పంపించిన ప్రతిపాదనలను కేంద్ర విద్యాశాఖ తిరస్కరించింది. ఆ ప్రతిపాదనలపై త్రిమెన్ కమిటీ సభ్యుల్లో ఇద్దరి సంతకాలు లేకపోవడంతో ప్రపోజల్స్‌ను రిజెక్ట్ చేసింది.హైదరాబాద్, ఆగస్టు 5జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు రాష్ట్రం పంపించిన ప్రతిపాదనలను కేంద్ర విద్యాశాఖ తిరస్కరించింది. ఆ ప్రతిపాదనలపై త్రిమెన్ కమిటీ సభ్యుల్లో ఇద్దరి సంతకాలు లేకపోవడంతో ప్రపోజల్స్‌ను రిజెక్ట్ చేసింది. దీంతో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రానికి జాతీయ అవార్డులు రావడం అనుమానంగానే ఉంది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం రాష్ట్రం నుంచి 153 మంది టీచర్లు దరఖాస్తు చేసుకోగా, 107 మంది సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేశారు.ఇందులో నుంచి ఆరుగురిని ఎంపిక చేసేందుకు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేశ్‌తో కూడిన త్రిసభ్య కమిటీని కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది. ఈ నెల 4లోగా జాబితా పంపించాలని గడువు విధించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి యోగితారాణా, నవీన్ నికోలస్ బ్రెజిల్ పర్యటనలో ఉండగా, వీరి సంతకాలు లేకుండానే సోమవారం రాత్రి ఆరుగురి పేర్లతో కూడిన జాబితాను పంపడంతో కేంద్రం తిరస్కరించింది.ఇవి కూడా చదవండి.. 8న ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీకి కౌన్సెలింగ్హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తున్న వివిధ యూజీ కోర్సులకు సంబంధించి ఎన్ఆర్ఐ కోటాలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 8న 'వాక్-ఇన్-కౌన్సెలింగ్' నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ మంగళవారం ప్రకటించారు. రాజేంద్రనగర్‌లోని పీజేటీఏయూ పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ వాక్-ఇన్-కౌన్సెలింగ్ ఉదయం 11 గంటల నుంచి జరగనున్నదని తెలిపారు. పూర్తి వివరాలను పీజేటీఏయూ అధికారిక వెబ్‌సైట్ లో పొందవచ్చని సూచించారు.

# హైబీపీ ఉంటే ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు గుండెపోటుకు సంకేతం కావచ్చు



అధిక రక్తపోటు ఉన్న రోగులలో గుండెపోటు ప్రమాదం ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తపోటు మీ వయస్సు కంటే ఎక్కువగా ఉంటే, గుండెపోటు ఈ ప్రారంభ సంకేతాలను చిన్నవిగా పరిగణించే పొరపాటు చేయకండి.. ఎందుకంటే.. ఇవి ప్రాణాంతకంగా మారవచ్చు.. కావున ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పపంచవ్యాప్తంగా వణికిస్తోన్న సైలెంట్ కిల్లర్ డిసీజ్.. హైపర్ టెన్షన్.. అదే హైబీపీ (అధిక రక్తపోటు).. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కోట్లాది మంది ఈ హైపర్‌టెన్షన్ సమస్యతో బాధపడుతున్నారు. తలనొప్పి, ఆకస్మిక తలతిరుగుడు, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నట్లయితే.. మీరు అధిక రక్తపోటు రోగి అయి ఉండవచ్చు. అయితే, ఈ లక్షణం వేరే వ్యాధి వల్ల కూడా రావచ్చు.. కావున వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, మీరు ఇంట్లోనే బిపి కొలిచే యంత్రంతో మీ బీపీ (రక్తపోటు) ని కూడా తనిఖీ చేసుకోవచ్చు. సిస్టోలిక్ పీడనం 180 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా డయాస్టొలిక్ పీడనం 110 లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు.. హైబిపి నుండి గుండెపోటు వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల పెద్దల రక్తపోటు 120/80%ఎఎ ఎస్త్ర% కంటే తక్కువగా ఉండాలి. మీ రక్తపోటు 130/80 %ఎఎ ఎస్త్ర% అయితే, జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

**అధిక రక్తపోటు గుండెకు ఎందుకు ప్రమాదకరం?..**

బిపి అనేది శరీరంలోని అన్ని భాగాలను చేరుకోవడానికి రక్తం ఉపయోగించే ఒక రకమైన పీడనానికి సంబంధించినది. అటువంటి పరిస్థితిలో, అధిక రక్తపోటు కారణంగా, గుండెకు తగినంత విశ్రాంతి లభించదు. దీని కారణంగా హృదయ స్పందన పెరగడం ప్రారంభమవుతుంది.. ధమనులు బలహీనపడటం వలన, గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

**బిపి రోగులలో గుండెపోటు లక్షణాలు ఇవే..**

ఛాతీ నొప్పి ఛాతీలో భారం %-% బిగుతుగా ఉండటం: గుండెపోటుకు ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి అత్యంత సాధారణ లక్షణం. సాధారణంగా ఈ నొప్పి ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున అనుభూతి చెందుతుంది. ఈ నొప్పి ఛాతీలో భారంగా.. బిగుతుగా అనిపించవచ్చు.

**గుండెపోటు నొప్పి ఎక్కడ వస్తుంది?**

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. మీ చేతులు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, అది గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చు..

**ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి.**

ఛాతీ నొప్పి ఉన్నా లేకపోయినా, శ్వాస ఆడకపోవడం అనేది గుండెపై ఒత్తిడికి సంకేతం కావచ్చు. దీనితో పాటు, వికారం, తలతిరుగుతున్న భావన కూడా గుండెపోటు లక్షణాలే.. కావున ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని.. వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

# సూపర్ ఫుడ్ అవిసె గింజల్లోని పోషకాల గురించి తెలుసా?



అవిసె గింజలను సూపర్ ఫుడ్‌గా, ఫంక్షనల్ ఫుడ్‌గా చెబుతారు. అంటే.. ఈ గింజలు పోషకాహారంగా మాత్రమే కాకుండా ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్న మాట. సాధారణ ధాన్యాలు కేవలం ఆకలిని తీర్చటానికే పరిమితమవుతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అనుబంధ సంస్థ పశ్చిమబెంగాల్ బారక్‌పూర్‌లోని కేంద్రీయ జనపనార, ఇతర నార ఉత్పత్తుల పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్) శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం అవిసె గింజల్లో పోషక, ఔషధ విలువలు ఇలా ఉన్నాయి: అవిసె గింజల్లో 35%-%43% కొవ్వు ఆమ్లాలు, 18%-%21% మాంసకృత్తులు, 25%-%28% డయటరీ ఫైబర్, 1%-%2% పిండిపదార్థాలు ఉంటాయి. ఒమెగా 3 కొవ్వు ఆమ్లం, ఎఎల్ఎ, లినోలీక్ ఆమ్లం(ఎల్ఎ), ఎసెన్షియల్ విటమిన్లు, అమినో ఆమ్లాలు, స్థూల%-%సూక్ష్మ మూలకాలు, లిగ్నాన్లు, ఫ్లావనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అత్యధిక మొత్తంలో పాలిఅన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు (పీయూఎఫ్ఏలు), ముఖ్యంగా ఎఎల్ఎలు, ఉంటాయి కాబట్టి అవిసె గింజలు ఆరోగ్యదాయకమైన అనుబంధాహారంగా ప్రాచుర్యం ?పొందాయి.. ఎఎల్ఎ, లిగ్నాన్లు పుష్కలంగా ఉండటం మూలంగా అవిసె గింజలు గుండెకు మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రోగుల్లో ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలను, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. అవిసె గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు కేన్సర్‌ను నిరోధిస్తాయి.మెనోపాజ్ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. మలబద్ధకం, మానసిక అలసటను తగ్గిస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. గాయాలను త్వరగా మానేలా చేస్తాయి. అవిసె గింజల పిండిని అనేక అనారోగ్యాలను తగ్గించడానికి అనాదిగా వాడుతున్నారు. అయితే, శ్యానోజెనిక్ గ్లైకోసైడ్స్, ట్రిప్సిన్ ఇన్‌హిబిటర్స్, ఫైటిక్ ఆసిడ్ వంటి యాంటీ న్యూట్రియంట్లు ఉన్నప్పటికీ.. మొత్తంగా చూస్తే అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు నెరవేరతాయి. అందువల్లనే అవిసె గింజలు ఔషధగుణాలున్న పోషక గింజలుగా ప్రసిద్ధి పొందుతున్నాయి.అవిసె నార ఉత్పత్తి కన్నా అవిసె గింజల ఉత్పత్తికి మన దేశ వాతావరణం అనుకూలమైనదని ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూరప్ దేశాల నుంచి అవిసె గింజలను దిగుమతి చేసుకోవటం వల్ల విదేశీ మారకద్రవ్యాన్ని మన దేశం నష్ట?తోంది. ఓఈసీ గణాంకాల ప్రకారం భారత్ ఫ్లాక్స్ ఫైబర్ దిగుమతులు 2016లో 3.15 కోట్ల డాలర్ల నుంచి 2021 నాటికి 9.45 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఫ్లాక్స్ ఫైబర్‌ను మనం పండిస్తున్న దానికీ, మన అవసరాలకు పెద్ద అగాధం ఉంది. అంటే, ఫ్లాక్స్ ఫైబర్ సాగును దేశీయంగా పెంచుకోవటానికి గల అవకాశాలను ఇది సూచిస్తోంది. అయితే, గింజల కోసం ఒక పంట, నార కోసం మరో పంట కాకుండా.. రెండిటి కోసమూ ఒకే పంటను పండించుకుంటే ఈ కొరతను తీర్చుకోవటం వీలవుతుంది. భారతీయ పరిస్థితులకు తగిన మేలైన నార అవిసె రకాలను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఫ్లాక్స్ ఫైబర్ ఉత్పత్తిలో మనం స్వయంసమృద్ధి సాధించవచ్చు. ఈ సవాలును అధిగమించేందుకు అనువైన వంగడాలను 2015లోనే జెఆర్ఎఫ్%-%2 (తైర)ను ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు విడుదల చేశారు. సాగు పెంచాలంటే చెయ్యాల్సిన మరో పని ఏమిటంటే.. మన దేశంలో వేడిగా, తేమగా ఉండే వాతావరణాల్లో చక్కగా పెరిగే అవిసె నార పంట సాగుకు అనువైన వంగడాలను రూపొందించుకోవటం ముఖ్యం. రైతులు తొలిగా సాగు చేసిన పంటల్లో ఒకటైన అవిసెకు ఆరోగ్య ప్రయోజనాలు చాలా మెండుగా ఉన్నాయి. ఈ గింజలతో వంట నూనె తయారు చేసుకోవచ్చు. ఔషధ గుణాలతో కూడిన ఆహారోత్పత్తులు చేసుకోవచ్చు. గానుగ పిండి పశుదాణాగా పనికొస్తుంది. కాండం పీచుతో వస్త్రాలను తయారు చేసుకోవచ్చు. ప్రపంచ అవిసె ఉత్పత్తి గతంలో కన్నా క్షీణించినప్పటికీ.. దీని సహజ ఆరోగ్యకర ఉత్పత్తుల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై పెరిగిన అవగాహన వంటి కారణాల రీత్యా అవిసె పంట తిరిగి పుంజుకోవడానికి అవకాశాలున్నాయి. ఉన్నతమైన అవిసె వంగడాలను అభివృద్ధి చేయడానికి అధునాతన బయోటెక్నాలజీ పద్ధతులను శాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో అవిసె 'అద్భుత పంట'గా తన ఖ్యాతిని మరింత మిన్నగా కొనసాగిస్తుందని ఆశిద్దాం.అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ 2021 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 134 కోట్ల డాలర్ల లిన్‌సీడ్ వాణిజ్యం జరిగింది. రష్యా, కెనడా, కజకిస్తాన్ ఎగుమతిలో ముందంజలో ఉన్నాయి. బెల్జియం, చైనా, అమెరికా ఎక్కువగా దిగుమతి చేసుకున్నాయి. 2021లో మన దేశం 1.35 కోట్ల డాలర్ల అవిసె గింజలను ఎగుమతి చేసింది. ప్రపంచ మార్కెట్‌లో ఇది 1%. అదే సంవత్సరం 1.53 లక్షల డాలర్ల విలువైన అవిసె గింజలను విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకున్నాం. 2021లో 98.5 కోట్ల డాలర్ల ముడి అవిసె నార వాణిజ్యం జరిగింది. ఫ్రాన్స్, బెల్జియం, అమెరికా, బెలారస్ ఎక్కువగా ఎగుమతి చేశాయి. చైనా, బెల్జియం, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకున్నాయి.అవిసె నార ఉత్పత్తి కన్నా అవిసె గింజల ఉత్పత్తికి మన దేశ వాతావరణం అనుకూలమైనదని ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూరప్ దేశాల నుంచి అవిసె గింజలను దిగుమతి చేసుకోవటం వల్ల విదేశీ మారకద్రవ్యాన్ని మన దేశం నష్ట?తోంది. ఓఈసీ గణాంకాల ప్రకారం భారత్ ఫ్లాక్స్ ఫైబర్ దిగుమతులు 2016లో 3.15 కోట్ల డాలర్ల నుంచి 2021 నాటికి 9.45 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఫ్లాక్స్ ఫైబర్‌ను మనం పండిస్తున్న దానికీ, మన అవసరాలకు పెద్ద అగాధం ఉంది. అంటే, ఫ్లాక్స్ ఫైబర్ సాగును దేశీయంగా పెంచుకోవటానికి గల అవకాశాలను ఇది సూచిస్తోంది. అయితే, గింజల కోసం ఒక పంట, నార కోసం మరో పంట కాకుండా.. రెండిటి కోసమూ ఒకే పంటను పండించుకుంటే ఈ కొరతను తీర్చుకోవటం వీలవుతుంది. భారతీయ పరిస్థితులకు తగిన మేలైన నార అవిసె రకాలను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఫ్లాక్స్ ఫైబర్ ఉత్పత్తిలో మనం స్వయం సమృద్ధి సాధించవచ్చు. ఈ సవాలును అధిగమించేందుకు అనువైన వంగడాలను 2015లోనే జెఆర్ఎఫ్%-%2 (తైర)ను ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు విడుదల చేశారు. సాగు పెంచాలంటే చెయ్యాల్సిన మరో పని ఏమిటంటే.. మన దేశంలో వేడిగా, తేమగా ఉండే వాతావరణాల్లో చక్కగా పెరిగే అవిసె నార పంట సాగుకు అనువైన వంగడాలను రూపొందించుకోవటం ముఖ్యం.

# లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

**అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..**

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూూు౧%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**


తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

# నాలుగే నాలుగు వారాలు టీకి దూరంగా ఉండి చూడండి శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. మనదేశంలో దాదాపు ప్రతి ఒక్కరూ చాయ్ ప్రియులే అని చెప్పాలి. ఎందుకంటే..దాదాపు అందరూ పొద్దున నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు టీ లాగించేస్తూనే ఉంటారు. ఉదయం నిద్రలేవగానే కప్పు కాఫీ, లేదా టీ కడుపులో పడకపోతే, బండికి ముందుకు సాగని పరిస్థితి చాలా మందికి ఉంటుంది. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి.. బద్ధకాన్ని వదిలించుకోవడానికి చాలా మంది టీ తాగుతుంటారు. తలనొప్పిని తగ్గించుకోవడానికి కూడా చాలా మంది చాయ్ తాగుతుంటారు. ఏ ఇద్దరు స్నేహితులు కలిసినా కూడా ముందుగా కలిసేది టీ తోనే..అలాంటి టీ తో లాభాలు సరే.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను పూర్తిగా తాగడం మానేయడం వల్ల మన శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం నెలరోజులు టీ తాగకపోతే నిద్ర నాణ్యత పెరుగుతుంది. టీ, కాఫీ అలవాటు మానేసిన వారిలో ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు టీ, కాఫీలను తాగడం మానేస్తే నిద్రలేమి సమస్య ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. . వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను తాగకపోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెప్పారు. నెల పాటు టీ తీసుకోకపోవడం ద్వారా రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని చెప్పారు. టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారిలో గతంకంటే చురుకుగా, హైడ్రేటెడ్‌గా ఉంటారు. టీ అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్యలు వెంటాడుతున్నాయి. నెల పాటు టీ తాగకపోతే దంతాల పసుపు సమస్య ఉండదు

# రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

**రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..!**

**నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్




హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలి%నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్11 మిలియన్ డాలర్లను సమీకరించిన జెహ్ ఏరోస్పేస్ముంబై, ఆగస్టు 5 : హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించినట్టు మంగళవారం తెలియజేసింది. ఎలివేషన్ క్యాపిటల్, జనరల్ క్యాటలిస్ట్‌ల నుంచి సేకరించిన ఈ నిధులతో తయారీ సామర్థ్యం, కార్యకలాపాల విస్తరణ చేపట్టనున్నట్టు స్పష్టం చేసింది.గత నెల్లోనే ఇందులో ఇండిగో పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. కాగా, విశాల్ సంఘ్వీ, వెంకటేశ్ ముద్రగళ్ల ఈ సంస్థను స్థాపించారు

## టాటా క్యాపిటల్ మెగా ఐపీవో




బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారు. డ్రాఫ్ట్ పేపర్స్ దాఖలురూ.17,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంన్యూఢిల్లీ, ఆగస్టు 5 : బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారుఇందులో 21 కోట్ల ఈక్విటీ షేర్లు ఫ్రెష్ ఇష్యూగా, 26.58 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్)గా రానున్నాయి. కాగా, ఓఎఫ్‌ఎస్‌లో టాటా సన్స్ ద్వారానే 23 కోట్ల షేర్లు సేల్‌కు వస్తున్నాయి. అలాగే ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) 3.58 కోట్ల షేర్లను అమ్మేయనున్నది.

## ఈడీ ఎదుట అనిల్ అంబానీ




రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం సెంట్రల్ ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కేసుతో సంబంధమున్న బ్యాంక్ లోన్ మోసం కేసుల్లో అధికారులు అంబానీని ప్రశ్నించారు. రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం సెంట్రల్ ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కేసుతో సంబంధమున్న బ్యాంక్ లోన్ మోసం కేసుల్లో అధికారులు అంబానీని ప్రశ్నించారూగా, గ్రూప్ సంస్థలు బ్యాంకుల నుంచి మోసపూరితంగా రూ.17 వేల కోట్లకుపైగా రుణాలను తీసుకున్నాయన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే గత నెల 24న ముంబైలో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన 50 సంస్థల కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఉద్యోగులుసహా 25 మంది ఇండ్లలోనూ సెర్చ్ చేసిన సంగతి విదితమే

## విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ గుడ్‌న్యూస్.. ఇలా చేస్తే మరో ఏడాది అప్‌డేట్స్..!




10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. విండోస్ 10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇకపై ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. అయితే, ఇప్పటికప్పుడు యూజర్లు అందరూ భయపడాల్సిన అవసరమేమీ లేదు. సాధారణ ట్రిక్‌తో సంవత్సరం పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందే అవకాశం ఉన్నది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10 యూజర్ల కోసం ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ాావఎబతీ‌ఎ పేరుతో ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.ఇప్పటికప్పుడు విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారకుండా, హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని యూజర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోగ్రామ్‌ను తీసుకు వచ్చింది. వినియోగదారులు ఇందులో వినియోగదారులు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందుతారు. అయితే, కొత్త ఫీచర్లు, టెక్ సపోర్ట్ మాత్రం ఉండదు. అయితే, ఈ సేవలను పొందేందుకు యూజర్లు 30 డాలర్లు (రూ.2500) ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. పీసీ బ్యాకప్ చేసి ఉంటే.. మైక్రోసాఫ్ట్ రివార్డ్ పాయింట్లు ఉంటే ఈ సేవలను మాత్రం ఉచితంగా పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మీరు వాడుతున్న విండోస్ 10 సిస్టమ్ వాడుతున్న అందరికీ మైక్రోసాఫ్ట్ ఉచితంగానే విండోస్ 11 ఉచితంగా ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నది. 10 ఓఎస్‌ను కొనసాగించాలనుకునే వారికి ఈఎస్‌యూ (%జుూఖ%) తీసుకోవచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు

## కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ.. సమస్యల్లో పెంపకందారులు



రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదురొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదురొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది.

**5 లక్షలమందికి ఉపాధి..**

దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉుత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడించింది. నిర్వహణలోనూ సంరక్షణ, మారెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది.

**నాటుకోళ్ల సంరక్షణ..**

నాటుకోళ్ల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ వాటి సంరక్షణ సమస్యగా మారింది. వీటిని పెంచే ప్రాంతాలలో కుకలు, పిల్లులు, ఇతరత్రా జంతువుల వల్ల రైతులు పెంపకానికి వెనకాడుతున్నారు. పైగా వీటి గుడ్ల నిల్వకు శీతల గిడ్డంగుల సౌకర్యం లేక ఎప్పటికప్పుడు వాటి అలాగే ఎపెంపకం భారంగా మారింది. మార్కెట్ సైతం లాభసాటిగా లేదని వాపోతున్నారు. ఈ సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ ఇండస్ట్రీకి తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డీపీఆర్ శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు

# పసిడి ధర పరుగో.. పరుగు.. మళ్లీ పెరుగుతున్న బంగారం రేట్లు

దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. మంగళవారం హైదరాబాద్‌లో 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.820 పుంజుకొని రూ.1,02,220 వద్ద నిలిచింది. 99.5 స్వచ్ఛత కలిగిన 22 క్యారెట్ తులం విలువ రూ.750 ఎగిసి రూ.93,700 దగ్గర స్థిరపడింది. దీంతో గత నెల 23న నమోదైన ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయి దరిదాపుల్లోకి మళ్లీ గోల్డ్ ప్రైస్ వచ్చినైట్టెంది. గ్రాముల రేటు రూ.820 పుంజుకొని రూ.1,02,220 వద్ద నిలిచింది. 99.5 స్వచ్ఛత కలిగిన 22 క్యారెట్ తులం విలువ రూ.750 ఎగిసి రూ.93,700 దగ్గర స్థిరపడింది. దీంతో గత నెల 23న నమోదైన ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయి దరిదాపుల్లోకి మళ్లీ గోల్డ్ ప్రైస్ వచ్చినైట్టెంది. మునుపెన్నడూ లేనివిధంగా నాడు 24 క్యారెట్ తులం రూ.1,02,330 పలికింది. 22 క్యారెట్ రూ.93,800గా ఉన్నది. ఇదిలావుంటే ఢిల్లీలో 24 క్యారెట్ రేటు రూ.800 ఎగబాకి రూ.98,820గా ఉన్నట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది.

**వెండికి డిమాండ్**

మార్కెట్‌లో బంగారంతోపాటు వెండికీ ఆదరణ కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఒక్కరోజే రూ.2,000 పెరిగి కిలో ధర ఢిల్లీలో రూ.1,12,000ను తాకింది. సాధారణ వినియోగదారులతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచీ డిమాండ్ ఉందని, అందుకే నిన్నమొన్నటిదాకా తగ్గుతూపోయిన రేట్లు.. తిరిగి విజృంభిస్తున్నాయని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రకంపనల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. ఫలితంగా ఇన్వెస్టర్లు సైతం తమ పెట్టుబడుల రక్షణార్థం.. గోల్డ్, సిల్వర్ వైపు చూస్తున్నారని నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు.

**గ్లోబల్ మార్కెట్‌లో..**

అంతర్జాతీయ మార్కెట్‌లో పుత్తడి ధర కొంతవరకు తగ్గుముఖం పట్టింది. న్యూయార్క్ స్పాట్ మార్కెట్‌లో 20.95 డాలర్లు లేదా 0.62 శాతం పడిపోయి ఔన్స్ రేటు 3,352.61 డాలర్లకు పరిమితమైంది. అయితే వెండి ధర మాత్రం స్థిరంగా 37.39 డాలర్ల వద్దే ఉన్నది. కాగా, ట్రంప్ సుంకాల బెదిరింపులు ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువను రికార్డు స్థాయి కనిష్ఠాల్లోకి దిగజార్చుతున్నదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇది ఇలాగే సాగితే గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకా పెరిగే వీలుందని చెప్తున్నారు. అలాగే అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల నిర్ణయం కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తుందని అంటున్నారు.



**మార్కెట్‌లో స్తబ్ధత**

బంగారం ధరలు పడుతూలేస్తూ ఉండటంతో రిటైల్ మార్కెట్‌లో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని వ్యాపారులు తెలియజేస్తున్నారు. శ్రావణ మాసం వచ్చినా శుభకార్యాలకు తప్పక అవసరమైతేనే కొంటున్నారని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. ధరలు ఇంకా పెరిగితే రాబోయే పండుగ సీజన్‌లో విక్రయాలు ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చన్న ఆందోళన వారిలో కనిపిస్తున్నది. ఇప్పటికే కస్టమర్లను ఆకట్టుకొనేందుకు రకరకాల ఆఫర్లను పెడుతున్నామని, అయినా స్పందన అరకొరగానే ఉంటుందని మెజారిటీ దుకాణదారులు చెప్తుండటం మార్కెట్‌లో నెలకొన్న స్తబ్ధతకు అద్దం పడుతున్నది

## రూ.500 నోట్లను వెనక్కి తీసుకోబోతున్నారా..? రాజ్యసభలో కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి..!




ఇటీవల దేశంలో ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.500 నోట్లను వెనక్కి తీసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇదే అంశంపై రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కీలక వివరాలు వెల్లడించారు ఇటీవల దేశంలో ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.500 నోట్లను వెనక్కి తీసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇదే అంశంపై రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కీలక వివరాలు వెల్లడించారు. రూ.500 నోట్లను రద్దు చేసే ఆలోచన ఏమీ లేదని తెలిపారు. రూ.100, రూ.200తో పాటు రూ.500 నోట్లు ఏటీఎంలలో అందుబాటులో ఉంటాయన్నారు. ఏటీఎంల ద్వారా రూ.100, రూ.200 నోట్ల డినామినేషన్‌కు సంబంధించి ఇటీవలశీట =ం 100 200 ںవఅశీ-ఎఅపేరుతో ఏప్రిల్ 28న సర్క్యులర్ జారీ చేసినట్లుగా ఆర్‌బీఐ ప్రభుత్వానికి తెలిపిందని తెలిపారు. దీని కింద అన్ని బ్యాంకులు, వైట్ టేబుల్ ఏటీఎం ఆపరేటర్స్ తమ ఏటీఎంలలో రూ.100, రూ.200 డినామినేషన్ న ఓట్లను క్రమం తప్పకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.రాజ్యసభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఆర్‌బీఐ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అన్ని ఏటీఎంలలో 75శాతం రూ.100 లేదంటే రూ.200 డినామినేషన్ బ్యాంక్ నోట్స్ కనీసం ఒక క్యాసెట్ అందుబాటులో ఉంచుతాయన్నారు. 2026 మార్చి 31 నాటికి 90శాతం ఏటీఎంలలో రూ.100, రూ.200 డినామినేషన్ నోట్స్ క్యాసెట్ కనీసం డిస్ట్రిబ్యూట్ చేస్తాయన్నారు. మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాఏప్రిల్ 2020 నుంచి మార్చి 2025 వరకు.. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో 76 కేసులను గుర్తించిందని.. వాటి నుంచి సెబీకి రూ.949.43కోట్లు రీఫండ్ (జరిమానా)గా అందిందని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెం) తొమ్మిది కేసులను గుర్తించిందని, ప్రధానంగా మల్టీ-లెవల్ మార్కెటింగ్ స్కామ్‌లకు సంబంధించినవి చెప్పారు. జనవరి 1, 2020 నుంచి జూలై 30, 2025 వరకు పెట్టుబడి మోసానికి సంబంధించిన మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 నిబంధనల ప్రకారం మనీలాండరింగ్ కింద ఈడీ 220 కేసులను విచారిస్తుందని చెప్పారు

## ఫైలింగ్ తర్వాత 30 రోజుల్లో వెరిఫై చేయకపోతే మీ ఐటీ రిటర్న్స్ చెల్లదు..!

మీరు ఆదాయపు పన్ను రిటర్న్స్‌దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్ లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్స్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్‌హెచ్చరిస్తున్నారు. మీరు ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్‌లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్స్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.కేవలం ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లో వివరాలు సమర్పించినంత మాత్రాన ప్రక్రియ ముగిసినట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి ఐటీఆర్ ఫైల్ చేసేందుకు పొడిగించిన గడువు సెప్టెంబర్ 15 తో ముగియనుంది. ఇప్పటికే చాలామంది పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే ఫైలింగ్ తర్వాత అత్యంత కీలకమైన వెరిఫికేషన్ దశను నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.డువులోగా వెరిఫై చేయని రిటర్న్‌లను ఆదాయపన్ను శాఖ ప్రాసెస్ చేయదు. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను రెండు పద్ధతుల్లో వెరిఫై చేయవచ్చు. అందులో మొదటిది సులభమైన ఈ-వెరిఫికేషన్ పద్ధతి. రెండోది ఆఫ్‌లైన్ పద్ధతి. ఆన్‌లైన్‌లో అయితే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా క్షణాల్లో వెరిఫికేషన్ పూర్తి చేయవచ్చు. ఇది చాలా సులభమైన, వేగవంతమైన పద్ధతి. ఇందుకు ఈ-ఫైలింగ్ పోర్టల్ లోకి లాగిన్ అయి, 'ఈ-వెరిఫై రిటర్న్' ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ 'ఆధార్ ఓటీపీ'ని సెలెక్ట్ చేసుకుని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే సరిపోతుంది.నెట్ బ్యాంకింగ్, డీమ్యాట్ ఖాతా, ఏటీఎంల ద్వారా ఎలక్ట్రానిక్ వెరిఫికేషన్ కోడ్ (%జుఎజ%) జనరేట్ చేసి కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ ఉన్నవారు దాని ద్వారా కూడా వెరిఫై చేసుకోవచ్చు. ఒకవేళ ఆఫ్‌లైన్ పద్ధతిని ఎంచుకుంటే, ఐటీఆర్-వి అకనాలెడ్జ్‌మెంట్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, దానిపై సంతకం చేసి, ఫైల్ చేసిన 30 రోజుల్లోగా బెంగళూరులోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌కు పోస్టులో పంపాలి.




అయితే ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది.ఏదైనా కారణంవల్ల 30 రోజుల గడువులోగా మీరు ఐటీఆర్ వెరిఫికేషన్ పూర్తి చేయలేకపోతే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ-ఫైలింగ్ పోర్టల్‌లోనే 'కండోనేషన్ ఆఫ్ డిలఅని అభ్యర్థన పెట్టుకోవచ్చు. ఆలస్యానికి గల కారణాలను వివరిస్తూ అభ్యర్థన సమర్పిస్తే ఆదాయపు పన్ను శాఖ దాన్ని ఆమోదించే అవకాశం ఉంటుంది. ఐటీ శాఖ ఆమోదం తెలిపితే మీ రిటర్న్ వెరిఫై అయినట్లుగా పరిగణిస్తారు

